




రవాణా శాఖా మంత్రి రాంప్రసాద్‌రెడ్డితో వేమిరెడ్డి దంపతుల భేటి

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర, రవాణా, క్రీడల శాఖా మంత్రి రాంప్రసాద్ రెడ్డిని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. సచివాలయంలోని మంత్రి ఛాంబర్ కు వచ్చిన వేమిరెడ్డి దంపతులు ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛమిచ్చి సత్కరించారు. వివిధ అంశాలపై వారు మంత్రితో చర్చించారు.



కంటైనర్లు పంపేశారు.. దుమ్మునెత్తినేస్తున్నారు..!

- తీర ప్రాంత ప్రజలు ఆందోళన
- క్షీణిస్తోన్న ఆరోగ్యాలు
- పర్యావరణాన్ని గాలికొదిలేసిన థర్మల్ పోర్టు యాజమాన్యం

కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం కంటైనర్ టెర్మినల్‌ను తరలించి, బొగ్గు దిగుమతి, ఇసుక ఖనిజం ఎగుమతిని పెంచింది. ఫలితంలో పోర్టు నుంచి దుమ్ము,దూళి వచ్చి గ్రామాలపై పడుతోంది. ఇదేసమయంలో థర్మల్ ఫవర్ ప్రాజెక్టుల నుంచి బూడిద అధిక సంఖ్యలో జనావాల్లోకి వస్తోంది. జనవరి వరకు కంటైనర్ దిగుమతి,ఎగుమతులు ఎక్కువ జరిగాయి. ఇప్పుడు లేకపోవడంతో మరో వ్యాపారంపై పోర్టు దృష్టి పెట్టింది. నవయుగ కంపెనీ ఉన్నప్పుడు పర్యావరణానికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకునేవారు. భారీగా మొక్కలను పెంచేవారు. అదాని కంపెనీ వచ్చాక ఒక్క మొక్క పెంచిన పరిస్థితులు కనిపించడం లేదు. థర్మల్ ప్రాజెక్టులు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోక పోవడంతో కృష్ణపట్నం పోర్టు పరిసర ప్రాంతాల్లో ప్రజలు కాలుష్య కోరల్లో చిక్కుకున్నారు. అనేక రకాల వ్యాధులతో బాధ పడుతున్నారు. తిండి, నీరు, గాలీ, సర్వం కాలుష్యమయమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి కంటైనర్ టెర్మినల్ తరలిపోవడం కూడా ఒక కారణంగా స్థానికులు చెబుతున్నారు..



నిత్యం కంటైనర్లు తిరిగే చోట్ల దుమ్ము, రేపుతోన్న బొగ్గులారీలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ తరలిపోవడంతో యాజమాన్యం మరో వ్యాపారాన్ని స్పీడ్ చేసింది. ప్రతి రోజు పోర్టు నుంచి విదేశాలకు కంటైనర్లు ఎగుమతి , దిగుమతులు జరిగేవి. తరచూ విజిల్స్ పోర్టుకు వస్తుండడం, ఇతర ప్రాంతాల నుంచి లారీలు వచ్చి తీసుకెళ్లడంతో ఇక్కడ అన్నిరకాల వ్యాపారాలు వృద్ధి చెందాయి. థర్మల్ ప్రాజెక్టుల వల్ల ఆ చుట్టుపక్క పల్లెలు కన్నీళ్లు పెడుతున్నాయి. 33 వేల మెగావాట్లతో 30 థర్మల్ ప్రాజెక్టులు వస్తున్నాయంటే కొంత కంగారు పడ్డారు. పర్యావరణ వేత్తలు, జెవివి, వంటి సైన్స్ సంస్థల ఆరోజే హెచ్చరించాయి. ఇంత పెద్ద స్థాయిలో వస్తే గ్రామాల్లో ప్రజలు ఉండలేరని, అనేక రకాల రోగాల భారినపడతారని తెలిపారు. ఊరూ వాడ ప్రచారం చేశారు. ఆరోజు కొందరు రాజకీయనేతల స్వార్థంతో గ్రామస్తులు పెడచెవిన పెట్టారు. పోర్టు ఆధారంగా థర్మల్ ప్రాజెక్టులు రావడం కొన్ని మూతపడడం జరిగాయి. ఎపి జెన్కో, సెమ్‌కాప్, జిందాల్, వేదాంత థర్మల్ ప్రాజెక్టులు విద్యుత్ తయారీ చేస్తున్నాయి. రోజు టన్నుల కొద్ది బూడిద బయటకొస్తుంది. దీనిని కొంత బయట ప్రాంతాలకు తరలిస్తున్నాయి. సిమెంట్ ఇటుకలు, ఇతర పరిశ్రమల్లో వాడకానికి బూడిద తీసుకెళ్తున్నారు. చిమ్నీల ద్వారా బయటకొచ్చే సమయంలోనే దక్షిణం గాలుల ప్రభావంతో గ్రామాలపై బూడిద దండయాత్ర చేస్తోంది. ఉదయం ఇంటి బయటచూస్తే బట్టలు, చెట్లు, సామగ్రి, ఇళ్లపైనా, తినే ఆహారం, ఒక్కటేమిటి ఎక్కడా చూసినా నల్లటి బూడిద ఉండడంతో తీర ప్రాంత ప్రజల్లో రోజూ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ప్రధానంగా ఆదాల నగర్, పాదర్తిపాళెం, మిద్దేరేవు, మధురానగర్, రామలిం గాపురం గ్రామాలను ఇతర ప్రాంతాలకు తరలించి గ్రామాలు ఏర్పాట్లు చేశారు. ముత్తుకూరు మండలంలోని నారికెళ్లపల్లి, చలివేంద్రం, కృష్ణపట్నం, ఈపూరు, చిల్లకూరు మండలంలోని తమ్మినపట్నం, నేలటూరు, పంట పాళెంలలో దుమ్ము, దూళితో జనం సతమత మవుతున్నారు. ఒకప్పుడు పర్యావరణం పరిరక్షణ పేరుతో వేలాది మొక్కలు నాటి వాటిని సంరక్షించి, కాలుష్యం ద్వారా ఏర్పడే నష్టాన్ని తగ్గించే పనిని తలపెట్టింది. తరచూ జిల్లా కాలుష్య నియంత్రణ అధికారులు తనిఖీలు నిర్వహించే వారు. థర్మల్ ప్రాజెక్టుల నుంచి వచ్చే బూడిద కాకుండా ఇటీవల కృష్ణపట్నం పోర్టు నుంచి ఇసుప ఖనిజం, బొగ్గు ఎగుమతులు, దిగుమతులు జరుగ ుతున్నాయి. ఇక్కడ నుంచి పెద్ద ఎత్తున బూడిద గ్రామాలపై పడుతోంది. పోర్టులో కిలో మీటరు పొడవునా పెద్ద ఎత్తన కొండలు దర్శనవి ుస్తున్నాయి. పోర్టులో అదాని పెత్తనం పెరిగాక ఏ ఒక్క అధికారీ పోర్టు వైపు కన్నెత్తి చూడడం లేదు. పర్యవేక్షణ లేదు. అడిగే నాథుడే కనిపించకపోవడంతో జనం చెత్తతో కాపురం చేస్తున్నారు. పిల్లలకు అనేక రకాల వ్యాధులు వస్తున్నాయి. శ్వాస సంబంధిత వ్యాధులతో పెద్దలు మంచం పడుతున్నారు. కొందరిలో పిల్లలు పుట్టే అవకాశాలు సన్నగిల్లు తున్నాయి. ఈ ప్రాంతంలోని యువకులకు పిల్లలను ఇవ్వడానికి కూడా బయట ప్రాంతం వారు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. ఒకరో ఇద్దరు బూడిద గురించి మాట్లా డితే పోర్టు, థర్మల్ ప్రాజెక్టుల యాజ మాన్యాలు రాజకీయనేతలు, స్థానిక దళారులతో అణిచివేసే ప్రయత్నాలు చేస్తున్నారని స్థానిక మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. అసలు ఊర్లో నుంచి బయట ఎక్కడికైనా వెళ్లిపోవాలని పిస్తుందని చెప్పారు. ఇలా ఉంటే మా గ్రామాల్లో కనుమ రుగైపోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వమైనా కష్టాలు చూడాలని వేడుకుంటున్నారు.

ఇటీవల దుమ్ము ఎక్కువైయింది..!

సుజాత, కృష్ణపట్నం

మేము రోజు చస్తూ బతుకుతున్నాం.. కృష్ణపట్నం పోర్టులో ఇటీవల కాలంలో బొగ్గు ఇసుప ఖనిజం రవాణా ఎక్కువగా జరుగుతున్నట్లు అనిపి స్తోంది. ఒక వైపు థర్మల్ పవర్ స్టేషన్ బూడిద మరో వైపు పోర్టు నుండి దుమ్ము మా ఆరోగ్యాలను నాశనం చేస్తున్నాయి. మా గ్రామానికి వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. కాలుష్యం, దుమ్ము, దూళితో రోజు భయం వేస్తుంది. ఆరోగ్యాలు సరిగా ఉండడం లేదు. ప్రతి వస్తువూ నల్లగా మారిపోతుంది. రాత్రి పడుకొని ఉదయం చూస్తే మా పరిస్థితులు అర్థం అవుతాయి. ఉపయోగం లేదు, పొలాలు లేవు. సంపాదన లేదు. ఏం పెట్టి జీవించాలి. ఇది చాలదన్నట్లు రోగాలు.. కొత్త ప్రభుత్వ మన్నా మా జీవితాలు మార్చు తుందేమో చూడాలి. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు.



'రొట్టెల పండుగ' సందడి..!

- నేడు లాంఛనంగా ప్రారంభం
- భారీగా తరలివస్తున్న భక్తులు
- నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

మతసామరస్యానికి ప్రతీకైన రొట్టెల పండుగ సందడి నెలకొంది. నేటి నుంచి లాంఛనంగా ప్రారంభం కానుంది. భక్తులు రద్దీ మంగళవారం నుంచే పెరిగింది. ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణా రాష్ట్రాల నుంచి భారీ ఎత్తున వస్తున్నారు. మంగళవారం ఉదయం నుంచి స్వర్ణాల చెరువుల భక్తులతో కిటకిటలాడింది. స్నానాలు చేసి, రొట్టెలు మార్చుకున్నారు. నేడు మోహర్రం కావడంతో భక్తుల రద్దీ మరంత పెరిగే అవకాశాలున్నాయి. పోలీసులు భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.. స్వర్ణాల చెరువు మంగళవారం నుంచే భక్తులతో కిటకిట లాడింది. నేడు పండుగ ప్రారంభం కానుంది. ముందుగానే భక్తులు వచ్చి రొట్టెలు మార్చుకుం టున్నారు. చెరువులో స్నానలు చేసి, దర్గాను దర్శించుకుంటున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. కర్నాటక , తమిళనాడు, ప్రాంతాల నుంచి బస్సులు, లారీలు, ఆటోలు, కార్లు పెద్దఎత్తున దర్శనమి స్తున్నాయి. ఎక్కడక్కడే టెంట్లు ఏర్పాట్లు చేసుకొని ఉంటున్నారు. మున్సిపల్ అధికారులు మరుగుదొడ్లు, స్నానపు గదులు, ఏర్పాట్లు చేశారు. సుమారు 2000 మంది పోలీసులు భారీ బందోబస్తు చేస్తున్నారు. 17 నుంచి 21 వరకు జరిగే పండుగలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలు, 52 సిసి కెమెరాలు, కంట్రోల్ రూమ్, 25 పార్కింగ్ ప్రదేశాలు,17 మొబైల్ పార్టీలు,తో అనేక చర్యలు చేపట్టారు. ఎస్‌పి కృష్ణకాంత్ మీటింగ్ ఏర్పాటు చేసి, పోలీ సులకు దిశ, నిర్దేశం చేశారు. మున్సిపల్, రెవెన్యూ , పోలీసు అధికారులు సమన్వ యంతో రొట్టెల పండుగను విజయ వంతం చేయాలని మంత్రి పి. నారాయణ విజ్ఞప్తి చేశారు. ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్నారు.



భారీగ తరలివస్తున్న భక్తులు

పరిసరాల పరిశుభ్రతకు చర్యలు

రొట్టెల పండుగకు విచ్చేసే భక్తుల భద్రత, పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రొట్టెల పండగ ఏర్పాట్ల గురించి బారా షాహిద్ దర్గా ప్రాంతంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో వివిధ శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఆస్ట్రేలియాలో ఇద్దరు యువకుల మృతి

జలపాతంలో పడటంతో ఘటన -మృతులు కందుకూరు, బాపట్ల ప్రాంత వాసులు

ప్రజాశక్తి-కందుకూరు :ఏపికి చెందిన ఇద్దరు యువకులు ఆస్ట్రేలియాలో ప్రమాదవశాత్తు నీటి కొలనులో మునిగి మృతిచెందిన సంఘటన మంగళవారం జరిగింది. ఆస్ట్రేలియాలో చదువుకుంటూ ఉద్యోగాలు చేసేందుకు కందుకూరుకు చెందిన ముప్పరాజు చైతన్య (35)బాపట్ల ఏరియాకు చెందిన బొబ్బ సూర్య తేజ వెళ్లారు. గత కొన్నేళ్లుగా అక్కడే ఉంటున్నారు. మంగళవారం ఆస్ట్రేలియా లోని ఓ జలపాతం చూసేందుకు చైతన్య, సూర్యతేజతోపాటు వారి స్నేహితుడు వెళ్లారు. జలపాతం చూసే సందర్భంలో బాపట్ల కు చెందిన బొబ్బ సూర్య తేజ కందుకూరుకు చెందిన ముప్పరాజు చైతన్యతో పాటు మరో వ్యక్తి వెళ్లాడు. సూర్య తేజ ,ముప్పరాజు చైతన్యతో పాటు వెళ్లిన వ్యక్తి జలపాతంలో పడిపోయారు. ఆ వ్యక్తిని కాపాడేందుకు సూర్య తేజ, చైతన్య ప్రయత్నం చేశారు. నీటిలో పడిన వ్యక్తి మాత్రం ప్రాణాలతో బయటపడగా బాపట్లకు చెందిన సూర్య తేజ, కందుకూరుకు చెందిన ముప్పరాజు చైతన్య మాత్రం జలపాతంలో పడి చనిపోయారు.చదువుతూ పార్ట్ టైం ఉద్యోగం చేస్తూ జలపాతంలో పడి ముప్పరాజు చైతన్య చనిపోయిన విషయం తెలిసి వారి కుటుంబంలో విషాధం నెలకొంది. కందుకూరి పట్టణం వరపర్లవారిపాలెంలో చైతన్య కుటుంబం నివాసం ఉంటుంది. చనిపోయిన చైతన్య సూర్యతేజ మృతదేహాల కోసం ఆ కుటుంబాలు ఎదురుచూస్తున్నారు .చివరి చూపులు చూసుకునేందుకు కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు. ఆస్ట్రేలియా నుంచి మృతదేహాలను రాష్ట్రానికి తీసుకరావడానికి రోజుల సమయం పడుతుందని తెలుస్తోంది. మతదేహాలను రాష్ట్రానికి ఎలా తీసుకొస్తారు అనే విషయంపై స్పష్టత లేదు. రాష్ట్ర ప్రభుత్వం మతదేహాలను తీసుకురావడానికి సహకరించాలని కుటుంబాలు కోరుతున్నాయి.



ముప్పరాజు చైతన్య, బొబ్బ సూర్య తేజ(ఫైల్)

పోర్టు కార్మికులపై యాజమాన్యం దాడి

ప్రజాశక్తి - నెల్లూరు :పని భారం తగ్గించాలంటూ పోర్టు కార్మికులు యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఇది సహించలేని పోర్టు యాజమాన్యం కార్మికులపై దాడికి పాల్పడింది. ఈ ఘటన సోమవారం అర్ధరాత్రి తర్వాత జరిగింది. వివరాల మేరకు అదాని కృష్ణపట్నం పోర్టులోని మారుతి నందన్ కంపెనీలో జరిగిన ఘటనలో ఓల్వా లారీ డ్రైవర్ సూర్యనారాయణ, వీర బాబు తీవ్రంగా గాయ పడ్డారు. ఈ సమాచారం తెలుసుకున్న సహచర కార్మికులు గాయపడ్డ వారిని హుటాహుటిన నగరంలోని మెడికవర్ హాస్పిటల్‌కు వైద్య చికిత్సల నిమిత్తం తరలించారు. పోర్టు కార్మికులు గాయపడి మేడికోవర్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న సమాచారాన్ని వైద్యశాల యాజమాన్యం స్థానిక పోలీస్టేషన్‌కు చేరవేసింది. పోర్టు యాజమాన్యం మద్దతు దారులు కార్మికులపై దాడి చేయడాన్ని కృష్ణపట్నం పోర్టు క్లియరింగ్ అండ్ ఫార్వాడింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఖండించారు. తీవ్రంగా గాయపడి ప్రయివేట్ వైద్యశాలలో చికిత్సలు పొందుతున్న కార్మికులను సిఐటియు నాయకులు పరామర్శించారు.

'గురుకులం' విద్యార్థులకు పరామర్శ

ప్రజాశక్తి-నెల్లూరు : నాయుడుపేట, ఎల్ ఎ సాగరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిన్న విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురై వైద్య చికిత్సల నిమిత్తం జిజిహెచ్‌లో ఉన్న 14 మంది విద్యార్థులను జడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ పరా మర్శించారు. మంగళవారం ఆమె నగరంలోని ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొన్నారు. అనంతరం అనారోగ్యానికి గురై జిజిహెచ్‌లో చికిత్సలు తీసుకుంటున్న విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలందించాలని సంబంధిత వైద్య అధి కారులకు సూచనలు చేశారు. అదే సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.

అగ్నిమాపక శాఖ సిబ్బంది సిద్ధం

ప్రజాశక్తి-నెల్లూరు :రొట్టెల పండుగ సందర్భంగా బారాషాహిద్ దర్గా ప్రాంతానికి వచ్చే యాత్రికులు ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు గురికాకుండా, ప్రాణ, ఆస్తి నష్టం చేకూరకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. అందులో భాగంగా జిల్లా అగ్నిమాపక అధికారులు కూడా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు జిల్లా అగ్నిమాపక అధికారి వి.శ్రీనివాసులరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దర్గా ప్రాంతంలో డ్యూటీ నిమిత్తం 130 సిబ్బంది ఏర్పాటు చేశా మన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఎలాంటి ఆస్తి నష్టం జరగకుండా నాలుగు వాటర్ టెండర్లు ఎక్కడ ఫైర్ జరిగిన ప్రమాదాన్ని నివారించేందుకు వాటర్ ట్రెండర్లు 4, రిస్క్ లైఫ్ బోట్లు 2, లైఫ్ జాకెట్ 15 ,లైఫ్ బాయిల్ 15 , ఎక్స్టింగ్ విషయర్స్ 40, పోర్టబుల్ పంపులు 8 అందుబాటులో ఉంచామన్నారు.

కౌలు పత్రాలపై అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :కౌలు పత్రాలపై మంగళవారం మండలంలోని కోడూరు, ముంగలదరువు రైతు సేవా కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంఎఒ వివి శి రీష రాణి మాట్లాడుతూ కౌలు రైతుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ మేరకు క్రాప్ కల్టివేటర్ రైట్ (సిసిఆర్‌సి) విధానాన్ని అమల్లోకి తెచ్చిందని శిరీష రాణి పేర్కొన్నారు. కౌలు పత్రాలు కలిగిన రైతులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందే అవకాశముందని తెలిపారు. ఈ పత్రాలు లేకుండా నోటి మాట ద్వారా భూ యజమానుల నుంచి పొలాలు తీసుకొని పంట సాగు చేసే వారని తెలిపారు. గ్రా మ వ్యవసాయ స హాయ కులు ఆర్. డయానా, కె. శెసి, ఇ. కుసుమ ఉన్నారు.

అంగన్‌వాడీ హెల్పర్ శ్రీలక్ష్మి మృతి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం ఏ సెంటర్ ఏకలవ్య నగర్‌లో అంగన్వాడి హెల్పర్ గా పనిచేస్తున్న జగన్నాథం శ్రీ లక్ష్మీ మంగళవారం మృతిచెందింది. . కందుకూరు అంగన్‌వాడీ ప్రాజెక్ట్ గౌరవాఅధ్యక్షులు ఎస్‌ఎ గౌస్ అంగన్వాడి వర్కర్ కేశవ కుమారి, అంగన్వాడి హెల్పర్ అనురాధ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



శ్రీలక్ష్మి భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న ఎస్‌ఎ గౌస్

'బిఆర్ ఆక్స్‌ఫర్డ్' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటి,మెడికల్ అకాడమి విద్యార్థి ఎ శ్యామ్ సిద్విలాస్ ..జాతీయ స్థాయిలో నిర్వహించబడిన జెఇఇ అడ్వాన్సుడ్-2024 లో ఆల్ ఇండియా ర్యాంక్ 2204 సాధించి ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఐఐటి ధార్వాడ లో సిఎస్‌ఇ బ్రాంచ్ నందు సీటు సాధించారు.ఈ సందర్భంగా మంగళవారం విలేకర్ల సమావేశం లో బిఅర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా కందుకూరు విద్యా రంగ చరిత్రలో ఇంటర్మీడియట్ తో పాటు ఇంటిగ్రేటెడ్ ఐఐటి ప్రోగ్రాం ద్వారా మా విద్యార్థి శ్యామ్ సిద్విలాస్ ఐఐటీలో సీటు సాధించారన్నారు.ఆ విద్యార్థిని, తల్లి తండ్రులను ,ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఆయన అభినందించారు .విద్యాసంస్థల తరపున ఆ విద్యార్థికి 50000 రూపాయల నగదును బహుమతి గా అందజేశారు. విద్యాసంస్థ ల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు, ప్రిన్సిపాల్స్ షాహుల్ హమీద్,ఇర్ఫాన్ ఉన్నారు.



విద్యార్థికి నగదు బహుమతి అందజేస్తున్న దృశ్యం

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని ఓగూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలోపంట సాగు చేసే కౌలు రైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ పై రైతులకు అవగాహన మంగళవారం సదస్సు జరిగింది. రాము మాట్లాడుతూ పంట సాగు చేసే ప్రతి రైతు ఖచ్చితంగా గ్రామ రెవెన్యూ అధికారినీ సంప్రదించి యజమాని పట్టాదారు పాసు పుస్తకం, ఇద్దరివీ ఆధార్ కార్డులు, కౌలు రైతు ఫోటో తో దరఖాస్తు చేసుకొని సాగు ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చు అని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు కె. శరత్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారి ఏ.శివ శంకర్ , గ్రామ పంచాయితీ సెక్రటరీ ఏమ్. నాగదుర్గ ఉన్నారు.

సస్యరక్షణపై సూచనలు

ప్రజాశక్తి ఉలవపాడు : మండలంలోని వీరేపల్లి గ్రామ సచివాలయంలో ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో మామిడి, పునాస మామిడి లో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు పంట అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యానవన శాఖ అధికారి బి. జ్యోతి మాట్లాడుతూ మామిడిలో పంట కోత అనంతరం తీసుకోవాల్సిన చర్యలు రైతులకు వివరించారు. పంటకోత పూర్తయిన పాదులు నిర్వహించడం. సరైన సూర్య రశ్మి కోసం కొమ్మ కత్తిరింపులు చేసుకోవాలని పలు సూచనలుచేశారు. ఉద్యాన శాఖ సహాయకులు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

'ఆధార్' నమోదు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : ఒకటో వార్డు ఏకలవ్య నగర్ (ఎస్టీ కాలనీ) లో విద్యాశాఖ సహకారంతో, జిల్లా గిరిజన సంక్షేమశాఖ(ఐటీడీఏ) ఆధ్వర్యంలో, గిరిజనులకు ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు హాజరైన సబ్ కలెక్టర్ జి.విద్యాధరి ఆధార్ నమోదు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు.జనార్ధనకాలనీ ప్రాంతంలో ఎస్టీలకు అనేక సంవత్సరాల నుంచి ఆధార్ కార్డు లేకపోవడం దానితో వారు సంక్షేమ పథకాలకు దూరంగా ఉండవలసి వచ్చిన నేపథ్యాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గతంలోనే గుర్తించారు. ఎన్నికల ప్రచారంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న తరుణంలో అక్కడ నివసిస్తున్న ఎస్టీలు తమకు ఆధార్ కార్డులు ఇప్పించవలసిందిగా మొర పెట్టుకోగా ఆధార్ అధికత సెంటర్ ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదవాడి సమస్యలను తీర్చడమే తమ ప్రథమ ప్రాధాన్యమన్నారు. సిబ్బంది స్థానిక ప్రజల వద్దకే వచ్చి కార్డులు జారీ చేయడం మంచి కార్యక్రమం అన్నారు. అనంతరం రెండు వార్డ్ లో చెరువు అలుగు వాగులో, మూడు రోజుల నుంచి జరుగుతున్న అభివద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.



ఇసుక తరలింపును అడ్డుకున్న ఎంపిపి

ప్రజాశక్తి-గుడ్లూరు : భారీ ఎత్తున ట్రక్కులతో ఇసుకని తరలించేందుకు జరుగుతున్న ప్రయత్నాలని ఎంపిపి పులి రమేష్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు సహకారంతో మంగళవారం అడ్డుకునాన్రు. దీంతో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గుడ్లూరు మండలం రాళ్లపాడు. దప్పడంపాడు .పరకంటపాడు మధ్యలో ఉన్న మన్నేరులో నిర్మించిన చెక్ డ్యాము లో గత వారం రోజులుగా ట్రక్కులతో ఇసుక అర్ధరాత్రి సమయంలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు గ్రామస్తుల సమాచారంతో ఎంపీపీ పులి రమేష్ రాళ్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ అద్దంకి శ్రీనివాసులు ,ఎల్లయ్య, పరకంటపాడు మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, గనిపినేని వెంకటేశ్వర్లు తదితరులు ఇసుక తరలింపును అడ్డుకున్న వారిలో ఉన్నారు.

ఎంఎల్‌ఎ 'ఇంటూరి'కి ధన్యవాదాలు

ప్రజాశక్తి-కందుకూరు : నియోజకవర్గంని ఎస్టీ యానాదులకు ఆధార్ కార్డుల విషయంలో ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారం దిశగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు చర్యలు తీసుకోవడం ఆనందంగా ఉందని ఎస్టీ యానాదుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు చేవూరి దుర్గాప్రసాద్, ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లవరపు సీత ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. సమస్యల పరిష్కార దిశలో ఎమ్మెల్యే శ్రీకారం చుట్టినందుకు ఎస్‌టి యానాదుల సంక్షేమ సంఘం తరుపున ప్రత్యేక కతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి షాక్ తగిలిం ది. తోటపల్లిగూడూరు మండలం కోడూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ యాటగిరి కష్ణవేణి మంగళ వారం వైసిపికి గుడ్ బై కొట్టి టిడిపిలో చేరిపోయారు.ఈ మేరకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్పంచ్ కష్ణవేణికి ఆత్మీయ ఆహ్వానం పలికా రు. చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ కష్ణవేణి చేరికతో సర్వేపల్లి నియోజ కవర్గంలో వైసిపి నుంచి టీడీపీలోకి చేరికలకు బోణీ అయ్యిందని చెప్పారు. దొంగ బిల్లులపై సంతకాల కోసం వైసిపి నాయ కులు పెట్టిన వేధింపులను తట్టుకోలేక తాను ఊరువది లి పెట్టి వరిగొండలో తలదాచుకున్నానని కష్ణవేణి వాపోయారు. నాయకులు వీరబోయిన గంగాధ ర్, బైన బోయిన శ్రీనివాసులు, ఊటుకూ రు అవినాష్, ఆవుల మునిరత్నం, ఊటుకూరు శ్రీనివా సులు, షేక్ అబూబకర్, చెరుకూరు పరం ధామయ్య, పా మంజి దొరబాబు, మూన సద్దాం హుస్సేన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - నెల్లూరు :జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 80 వసంతాల వేడుకలు, 20 వ వైద్య వైజ్ఞానిక మహా సభల కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి రామరావు , సమగ్ర శిక్ష ఎ.పి.సి అధికారిణి ఉషారాణి ఆరిష్కరించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అశ్వస్థుడు సురేంద్రరెడ్డి మాట్లాడులు ఎ.పి.టి. ఎఫ్ స్థాపించి 80 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆగస్టు 10 న నగరం లోకి టౌన్ హాలులో 20 వ విద్యా వైజ్ఞానిక మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫెడరేషన్ బాధ్యులు ఎం. పిచ్చిబాబు, ఎస్ కే యం రియాజ్ , సిహెచ్ వి కష్ణారెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి-నెల్లూరు :రొట్టెల పండుగ సందర్భంగా నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించే నేపథ్యంలో యాత్రికుల వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ మళ్ళింపు వంటి చర్యలు చేపట్టినట్లు ఎస్‌పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు.

పోర్టు కార్మికులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి -నెల్లూరు : కృష్ణపట్నం పోర్టులో వోల్వో డ్రైవర్లుగా పనిచేస్తున్న సూర్యనారాయణ, వీరబాబులను డ్యూటీలో ఉండగా దాడి చేసి గాయపరిచిన వారిని వెంటనే అరెస్టు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. దాడిలో గాయపడి మేడికోవర్ వైద్యశాలలో చికిత్సలు పొందుతున్న బాధితులను సిఐటియు నాయకులు మంగళవారం పరామర్శించారు. నాయకులు మాట్లాడుతూ సమస్యలపై ప్రశ్నించిన కార్మికుల పైన దాడులు చేయించడం అదానీ యాజమా న్యానికి తగునా? సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు టీవీ ప్రసాద్, కే అజయ్ కుమార్ ప్రశ్నించారు. కార్మికులను వేధించడం, దాడులు చేయించడం అన్ ఫెయిర్ లేబర్ ప్రాక్టీసెస్ కిందకి వస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతనం ఉండాలని, పని భారం తగ్గించాలని వారి సమస్యల మీద కష్ణపట్నం పోర్టు అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ ని కలిస్తే, అది తప్పుగా భావించి కొంతమంది కాంట్రాక్టర్లు ఉద్యోగులు పురికొల్పి కార్మికులపై దాడులు చేయించడం సమంజసం కాదన్నారు. అత్యంత ఆధునికమైన వోల్వో ట్రక్కు డ్రైవర్లకు కేవలం 14 వేల రూపాయలు మాత్రమే పాక్షికనైపుణ్యం కలిగిన వేతనాలను చెల్లిస్తూ యాజ మాన్యం దోపిడీ చేస్తుందన్నారు. ఘటనకు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సిఐటియు కష్ణపట్నం పోర్టు వర్కర్స్ యూనియన్ నాయకులు గోగుల శ్రీనివాసులు,పెంచల నరసయ్య, గడ్డం అంకయ్య ఉన్నారు.



కార్మికులను పరామర్శిస్తున్న సిఐటియు నేతలు

కుష్టు వ్యాధి నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

కుష్టు వ్యాధి నివారణ సామాజిక బాధ్యత అని వైద్యాధికారి డా.ఇమ్రాన్ తెలిపారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ నగర్ యు.పి.హెచ్.సి పట్టణ ఆరోగ్య కేంద్రంలో జిల్లా కుష్టు వ్యాధి నిర్మూలన సంస్థ, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి మీద అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ మాట్లాడుతూ జూలై 18వ తేదీ నుంచి ఆగష్టు 2వ తేదీ వరకు జరుపతలపెట్టిన ఇంటింటి కుష్టువ్యాధి సర్వే కార్యక్రమము జరుగుతుందన్నారు. ముందస్తు గుర్తింపే కుష్టువ్యాధి నిర్మూలనకు సాధ్యమన్నారు. డిపిఎంఒ డాక్టర్ బి.వి.సుబ్బయ్య మాట్లాడుతూ మైకో బాక్టీరియమ్ లెప్రే అనే బాక్టీరియా వల్ల ఈవ్యాధి వస్తుందన్నారు. చర్మంపై స్పర్శ లేని, నొప్పి, దురదలేని మచ్చలు, చర్మంపై ఎర్రని లేదా రాగిరంగు మచ్చలు, కనురెప్పలు పూర్తిగా మూయలేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదిం చాలన్నారు. జిల్లా పి.హెచ్.పి అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, హాస్పిటల్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ఉన్నారు.

'జిపిఎస్' జిఒ రద్దు హర్షణీయం

ప్రజాశక్తి-నెల్లూరు

గత ప్రభుత్వంలో సిపిఎస్ ఉద్యోగులను జిపిఎస్ ఉద్యోగులగా మార్చుతూ ఇచ్చిన జిఒను రద్దు చేస్తూ సిఎం నారాచంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకోవడం హర్ష ణీయమని ఎన్‌జిఒ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఎన్‌జిఒ భవన్‌లో ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులకు సంబంధించి రాష్ట్ర ఎన్ జీ ఓ సంఘ నాయకులు జీ పీ ఎస్ వలన కలిగే నష్టాలను పలు దఫాలు గత ముఖ్యమంత్రి కి తెలిపిన వినిపించుకోలేదన్నారు. పాతపెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గత ప్రభుత్వం హయాంలో నిరసన కార్యక్రమాలు చేపట్టిన సమయంలో ఉద్యోగులపై అక్రమంగా పెట్టిన కేసుల పెట్టారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం గత ప్రభుత్వం ఉద్యోగులపై అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తివేయాలని,సీ పీ ఎస్ ను రద్దుచేసి ఓ పీ ఎస్ ను పునరుద్ధరించాలని ప్రస్తుత ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. జిల్లా కార్యదర్శి వెంకటస్వామి,అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయవర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామకష్ణ,ఉపాధ్యక్షులు కరుణమ్మ, మధు ,కష్ణం రాజు,శ్రీధర్,కష్ణకుమార్,సంయుక్త కార్యదర్శులు గిరిధర్,పెంచలయ్య, విజయ కుమార్, రాజేంద్రప్రసాద్,సువర్ణ,సిటీ అధ్యక్షులు రామ కష్ణా రెడ్డి ఉన్నారు.

టిడ్కో గృహ సముదాయాన్ని అభివృద్ధి చేస్తా..

ప్రజాశక్తి-కావలి

టిడ్కో గృహ సముదాయాన్ని మహా నగరంగా మార్చడానికి కృషి చేస్తానని ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణం ముసునూరు పంచాయతీ పరిధిలో నిర్మించిన టిడ్కో ఇళ్లను ఆయన మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. పలు ఇళ్లల్లోకి వెళ్లి అక్కడ నివసిస్తున్న వారి నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్లు, పార్కు, నీటి ట్యాంక్, రోడ్డు, డ్రైనేజీలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో పాల్గొని టిడ్కో లబ్ధిదారుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నారని, పనులు త్వరితగతిన పూర్తి చేయిస్తానని ఎంఎల్ఎ తెలిపారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల ఆవరణలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని, ఇకపై పుష్కలంగా నీరు అందిస్తామని తెలిపారు. నెలలోపు కరెంట్ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. పాములు సంచారం లేకుండా ఆవరణ పరిశుభ్రంగా ఉంచుతామన్నారు. పార్కులలో మొక్కలు నాటుకొని, సంరక్షించాలని, ఆర్గానిక్ కూరగాయలు పండించుకోవచ్చని, పార్కును కూడా పరిశుభ్రంగా ఉంచుకోవచ్చన్నారు. టిడ్కో లబ్ధిదారులు ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందరి ఓటరు కార్డులు, రేషన్, కార్డులు, ఆధార్ కార్డులు టిడ్కో ప్రాంతానికే మార్చు కోవాలన్నారు. తద్వారా రేషన్ ఆయా ప్రాంతంలోనే తీసుకోవచ్చని, ఓట్లన్నీ ఒకేచోట ఉండటంతో నాయకులతో అభివృద్ధి పనులు చేయించుకోవచ్చని తెలిపారు. కావలి పట్టణానికి అమృత్ పథకం ద్వారా రావాల్సిన నీటిని 5 సంవత్సరాలుగా రానీయకుండా, కావలి ప్రజల దాహార్తిని తీర్చని కావలి కాలేయుడు మాజీ ఎంఎల్ఎ అని విమర్శించారు. అభివృద్ధి చేసే చంద్రబాబు ప్రజలకు అండగా ఉన్నారని ఒక సంవత్సరంలోపు అమృత్ పథకం ద్వారా నీటిని కావలి ప్రజలకు అందజేస్తానన్నారు. గృహ యజమానులు అందరూ ఇళ్లలో చేరాలని, ఇళ్లలో చేరిన వారికి ప్రభుత్వం ఏదైనా లబ్ధి చేకూర్చవచ్చని, అది వృథా కాకుండా ఉండడం కోసం తప్పక లబ్ధిదారులు ఇళ్లలో చేరవలసిన అవసరం ఉందన్నారు. సాంకేతిక కారణాలతో లోన్లు రాని వారికి వచ్చేలా మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. అందరి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని, నిరంతరం ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. టిడ్కో ఆవరణలో ఎలాంటి సమస్య వచ్చిన టిడిపి తరఫున పరిష్కరించడానికి కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబును ఇన్‌ఛార్జిగా నియమిస్తున్నానని ఎంఎల్ఎ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి డి.వి.కె.శీనా నాయక్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, విద్యుత్ శాఖ ఇఇ వెంకట్, టిడ్కో ఇఇ ఉమా శంకర్ శర్మ, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, లీగల్‌సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, పట్టణ ప్రధానకార్యదర్శి జ్యోతిబాబు రావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, జనసేన జిల్లా కార్యదర్శి సమ్మును వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, 1వ వార్డు నాయకులు కొండా వెంకట్రావు, పిలిమిట్ల సుబ్రహ్మణ్యం, కొమర వెంకటేశ్వర్లు, రాపూరి మురళి, యానాది, నాయకులు పాల్గొన్నారు.


ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డికి వివరాలు తెలియజేస్తున్న అధికారులు

20న సర్వసభ సమావేశం



ప్రజాశక్తి-ఉదయగిరి

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 20వ తేదీన ఉదయం 10.30 గంటలకు సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందని ఎంపిడిఒ ఈశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం 20న శనివారం మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు మూలె పద్మజ అధ్యక్షతన జరుగుతుందని కావున, సమావేశానికి మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గపు సభ్యులు, జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, శాశ్వత ఆహ్వానితులని సర్పంచులు అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, వ్యవసాయ శాఖ, పంచాయితీ రాజ్ శాఖ, గృహ నిర్మాణ శాఖ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, పౌర సరఫరాల శాఖ, విద్యుత్ శాఖ, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఇరిగేషన్ శాఖ, స్వయం సహాయక బృందం, అటవీ శాఖ, ఆరోగ్య శాఖ, పశుసంవర్ధక శాఖ, రోడ్డు, భవనాల శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ కార్యక్రమాలపై సమీక్ష ఉంటుందని తెలిపారు. ప్రధానంగా అధ్యక్షుల అనుమతితో ఇతర అంశాలపై సమీక్ష ఉంటుందన్నారు.

శ్రావణ్‌కుమార్‌కు సన్మానం



ప్రజాశక్తి-బిట్రగుంట

స్థానిక ఆదరణ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎపి రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్టులో రాష్ట్రస్థాయి రెండవర్యాంకు సంపాదించిన కట్టిపల్లి శ్రావణ్ కుమార్‌ను కావలి జనసేన నాయకులు సిద్ధు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిద్ధు మాట్లాడుతూ శ్రావణ్‌కుమార్‌కు విద్యపై ఉన్న పట్టుదలను తాను అభినందిస్తున్నాని తెలిపారు. కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పోల్గొన్నారు.

ఘనంగా మొహర్రం వేడుకలు



ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని మర్రిపాడు, పడమటినాయుడుల్లి, సింగనపల్లి, పల్లవోలు, కొత్త అల్లంపాడు, కృష్ణాపురం గ్రామాల్లో ముస్లిం సోదరులు మొహరం వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మంగళవారం పెద్దఫీర్ల సరిగేసు అనంతరం అగ్నిగుండ మహోత్సవం నిర్వహించి యువతీ యువకులు అగ్నిగుండం తొక్కారు. గ్రామ పురవీధుల్లో పీర్లను ఊరేగించారు. కులమతాలకతీతంగా హిందూ - ముస్లిములు పూజలు చేసి చక్కర చదివింపులు చేశారు. వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

కలిగిరమ్మ సేవలో నాయకులు



ప్రజాశక్తి-కలిగిరి

భక్తుల కొంగుబంగారమై కలిగిరిలో వెలిసిన కలిగిరమ్మ తిరునాళ్ల సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. జనసేన మండల అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆయనకు పలువురు ఘన స్వాగతం పలికారు. పూలమాలవేసి సత్కరించారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు కూడా ఆయన్ను సాదరంగా సత్కరించారు. మూడు సంవత్సరాలుగా అమ్మవారిని దర్శించుకుంటున్నానని సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలన్నారు. ఆలయ కమిటీ సభ్యులు జె.అంకిరెడ్డి, రావూరి రమేష్, ఒ.మాల్యాద్రి, నిశంకర్ సురేష్, శివ, గోవిందులు, సునీల్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన బస్ సర్వీస్‌లు ప్రారంభం



ప్రజాశక్తి-ఉదయగిరి

హైదరాబాదు నూతన బస్సు సర్వీసులను ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ప్రారంభిస్తున్నట్లు డిఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ ఉదయగిరి ఆర్‌టిసి డిపో పరిధిలోని ప్రయాణికుల సౌకర్యార్థం ఉదయగిరి నుంచి హైదరాబాద్ ఎంజిబిఎస్, జెబిఎస్, మియాపూర్ బిహెచ్‌ఇఎల్ వెళ్లడానికి అత్యాధునిక సౌకర్యం కలిగిన నూతన సూపర్ లగ్జరీ సర్వీసును ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సర్వీసును ఎంఎల్ఎ కాకర్ల సురేష్ చేతులమీదుగా గురువారం మధ్యాహ్నం నాలుగు గంటలకు ప్రారంభిస్తా న్నారు. ఈ సర్వీసులు ప్రతి రోజు రాత్రి 8:30 గంటలకు డిపో నుంచి బయల్దేరుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు



ప్రజాశక్తి-కావలి


కావలి సీనియర్ సివిల్ జడ్జి, లోక్ అదాలత్ చైర్మన్ ఎం.శోభ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బ్రిడ్జి సెంటర్లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఇనకం సాయిప్రసాద్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ వాడకం వల్ల ప్రాణ రక్షణ, తలకు గాయాలు వంటి వాటిని రక్షించుకోవచ్చని, అలా బైకులపై వెళ్లే వారు హెల్మెట్ ధరించాలని లేనియెడల జరిమానా విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది కె.చంద్రశేఖర్ రెడ్డి, రిపోర్టర్ నయీం, మెకానిక్, విద్యార్థులు పాల్గొన్నారు.

సిసిఆర్ కార్డులు పంపిణీ



ప్రజాశక్తి-కోవూరు

కొడవలూరు మండలంలోని నార్త్ రాజుపాలెంలో పంట సాగుదారులకు సిసిఆర్‌సి కార్డులపై రైతులకు మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌలు రైతు చేసేందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రం సంబంధించిన వివిఎ, విఆర్ఓల నుండి పొందాలని సూచించారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందన్నారు. యాజమాన్యాల భూమి హక్కులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటపై మాత్రమే కౌలు దారునికి హక్కు ఉండేలా కౌలు రైతు చట్టాన్ని రూపొందించడం న్నారు. 11 నెలల కాల పరిమితితో కార్డులు అందజేస్తున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో ఎఇఒ ఎ.అనూష, విఆర్ఒ మల్లికార్జున, ప్రియదర్శిని, పంచాయతీ సెక్రెటరీ జి.జాలయ్య, వివిఎ డి.శివజ్ఞాన, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



కౌలుకార్డులను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-జలదంకి

కౌలు భూములను సాగు చేసుకుంటున్న రైతన్నలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కౌలుదారు కార్డులను పొంది ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి జి.వెంకట రమణయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని అన్నవరం సచివాలయంలో జరిగిన కౌలు రైతు అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. పూనూరు రామకృష్ణారెడ్డి, మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం అందజేసే పంటల నష్టపరిహారాన్ని పంటల బీమాను పొందాలంటే కౌలుదార్ కార్డు ఉండాలన్నారు. దాంతో పాటు, పంటల బీమా, ధాన్యం అమ్మకాలు జరిపేందుకు కౌలు రైతు కార్డులు ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి ప్రతిఒక్క కౌలుదారు భూ యజమానికి సంబంధించిన భూపత్రాలు, ఆధార్ కార్డు జెరాక్స్‌లను అదేవిధంగా కౌలుదారుడు తమ ఫోటోను, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకం జెరాక్స్‌లను, మొబైల్ నెంబర్‌ను సంబంధిత అధికారులకు అందజేస్తే కౌలుదారు కార్డులు అందజేస్తారన్నారు. కాబట్టి ప్రతిఒక్క కౌలురైతు విధిగా కౌలుదారు కార్డులను పొంది ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు కోర్సిపాటి మహాదేవరెడ్డి, చిత్తాబత్తిన మస్తాన్ రెడ్డి, నక్క మాధవరావు, నిమ్మలపల్లి రామచైతన్య, గంట అశోక్, కాసు చెంచు నాయుడు, దేవరపల్లి ఆదిరెడ్డి, కాసు కొండసనాయుడు, అల్లి శ్రీనివాసులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ మాధవి, విఆర్ఏలు బాబు, మల్లికార్జున, ఎం.రమణయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.


పక్కకు వాలిన విద్యుత్ స్తంభం

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి-ఉదయగిరి

కుర్రపల్లిలో విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం నుండి కాపాడాలని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కుర్రపల్లిలోని చేదురు బావి వీధిలో గతంలో విద్యుత్ స్తంభం మరమ్మతులు గురి కావడంతో దానికి సపోర్టుగా మరో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేశారని గత కొద్ది రోజుల నుండి వీస్తున్న గాలులకు సపోర్టుగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం వాలిపోవడంతో పాత విద్యుత్ స్తంభం కులేందుకు సిద్ధంగా ఉండడంతో నిద్రలేని రాత్రులను గడుపుతున్నట్లు గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు సమాచారం అందించిన పట్టించుకోవడం లేదని వాపోయారు. ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందని భయం గుప్పెట్లో గ్రామస్తులు ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆత్మీయ సన్మానం



ప్రజాశక్తి-కావలి

రెండు రోజుల క్రితం హైదరాబాద్ నగరంలో 'మనం ఫౌండేషన్' వారు కావలి పట్టణం ఆటో డ్రైవర్, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రకు డాక్టరేట్, వారి కుమార్తె నాట్య గురువు గంగపట్నం లిఖితకు పద్మ ప్రతిభా అవార్డు అందజేశారు. అదే వేదికపై కావలి సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత శిష్యులు ప్రదర్శించిన శ్రీ శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం ఎందరో మన్ననలు పొంది కావలికి మంచి పేరు తీసుకోని వచ్చిన సందర్భంగా మంగళవారం వింజమూరులో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఒట్టూరు శ్రీనివాసులు అభినందన సభ ఏర్పాటు చేసి, ఆటో డ్రైవర్ సురేంద్రను, నాట్య గురువు గంగపట్నం లిఖితను ఘనంగా సన్మానించారు. అనంతరం నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు అభినందనలు తెలియజేసి, అందరికీ స్వీట్ బాక్సులు అందజేశారు. సంస్థసభ్యులు ఎఎస్ఐ ఒట్టూరు శ్రీనివాసులు - నీరజ దంపతులు, ఆత్మకూరు కల్లయ్య - విజయలక్ష్మి దంపతులు, ఒట్టూరు. చిత్ర కల్పన, ఆత్మకూరు లక్ష్మి ప్రసన్న, బుర్లా.రఘుకుమార్ రెడ్డి, గంధం ప్రసన్నాంజ నేయులు, నేలటూరి శివప్రసాద్‌రెడ్డి, ఆర్‌వి.డి.ఎస్.వెంకటేశ్వర్లు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆత్మకూరు కల్లయ్య సభాధ్యక్షతన అభినందన సభకొనసాగించారు.

సచివాలయంలో ఫొటోలు ఆవిష్కరణ



ప్రజాశక్తి-జలదంకి

అన్నవరం సచివాలయంలో మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఎంఎల్ఎ కాకర్ల సురేష్ చిత్రపటాలను పూనూరు రామకృష్ణారెడ్డి, ఎంపిటిసి కోర్సిపాటి మహదేవ రెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూనూరు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తరువాత కేక్‌ను కట్ చేసి ఆనందోత్సాహాలతో అందరికీ పంచిపెట్టారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి.వెంకటరమణయ్య, ఎంపిటిసి చిత్తాబత్తిన మస్తాన్ రెడ్డి, మాల్యాద్రి, జనసేన నాయకుడు నిమ్మలపల్లి రామ్‌చైతన్య, గంట అశోక్, నక్క మాధవరావు, పంచాయతీ కార్యదర్శి ఆర్ రేవతి, విఆర్ఓ చెన్న కృష్ణయ్య, సచివాలయం సిబ్బంది, కాసు చెంచునాయుడు, కాసు కొండప నాయుడు, దేవరపల్లి ఆదిరెడ్డి, మారెళ్ళ కోటారెడ్డి, విఆర్ఎలు బాబు, మల్లికార్జున, ఎం.రమణయ్య, అల్లి శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంగం బ్యారేజీ పరిశీలన



ప్రజాశక్తి-సంగం

సంగం బ్యారేజీను మంగళవారం తహశీల్దార్ రమాదేవి, ఎస్ఐ నాగార్జున రెడ్డి సందర్శించారు. రొట్టెల పండుగ నేపథ్యంలో యాత్రికుల కొరకు బ్యారేజీ వద్ద తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై సిబ్బందితో చర్చించారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, పంచాయతీ అధికారుల సమన్వయంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఐదు రోజుల పాటు బ్యారేజీ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ వినిత

18 నుంచి ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-ఉదయగిరి

కుష్టు వ్యాధి నివారణకు 18 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు వైద్యురాలు వినిత, సిబ్బంది కలసపాటి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సిహెచ్ కార్యాలయం ఆవరణంలో ఆశ సిబ్బందికి వారు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆశ, వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి కుష్టు వ్యాధి నుంచి అప్రమత్తంగా ఉండేందుకు పలు సూచనలు సలహాలు అందజేస్తూ వ్యాధిగ్రస్తుల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఆలసత్వం నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు.

నాణ్యమైన రొయ్య పిల్లలు ఉత్పత్తి చేయాలి

- మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు


హేచరీలో పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-విడవలూరు

తీర ప్రాంతంలో ఉన్న హేచరీలు నాణ్యమైన రొయ్య పిల్లలను ఉత్పత్తి చేయాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని మంగళవారం జిల్లా మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు హెచ్చరించారు. మండలంలోని పొన్నపూడి గ్రామంలో ఉన్న మున్నంగి హేచరీని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొయ్య పిల్ల ఉత్పత్తి విషయంలో హేచరీ యాజమాన్యం నిర్లక్ష్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కారణంగానే నాసిరకమైన తల్లి రొయ్యలు తీసుకొచ్చి పిల్లలను ఉత్పత్తి చేస్తున్నారన్నారు. దాంతో సరైన దిగుబడి రాని కారణంగా ఆక్వా రైతులు తీవ్ర నష్టాలను చవిచూడటంతో పాటు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు. ముఖ్యంగా హేచరీ యాజమాన్యం టైగర్ రొయ్య పిల్లల ఉత్పత్తి విషయంలో నాణ్యమైన పిల్లలను ఉత్పత్తి చేయకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రొయ్య పిల్లల ఉత్పత్తి విషయంలో హేచరీల యాజమాన్యం తీసుకుంటున్న నిర్ణయాలపై, అలాగే హేచరీలో మౌలిక వసతులుపై ఆయన ఆరా తీశారు. ఆయనవెంట మత్స్య శాఖ ఎడి ఇఇ ఆర్ బాబు, సిఎఎ కమిటీ సభ్యులు దివాకర్, సచివాలయ ఉద్యోగులు సహన్, మత్స్యశాఖ సిబ్బంది ఉన్నారు.

ప్రజలకు శుద్ధ నీటిని అందించండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున పట్టణానికి సరఫరా చేసే నీటిని శుద్ధి చేసి ప్రజలకు అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, కమిషనర్ ఫజులుల్లా, కౌన్సిలర్లు, టిడిపి నాయకులతో కలసి పట్టణానికి నీటిని అందచేసే మినరల్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు అందజేశారు. నీటి కాలుష్యం కారణంగా పలు వ్యాధులు సంక్రమించే అవకాశముందని, వర్షాలు సైతం కురుస్తున్నందున నీరు కలుషితం అయ్యేందుకు అవకాశముందన్నారు. అధికారులు ఆ విషయంలో శ్రద్ధ తీసుకుని నీటిని శుద్ధి చేసి అందించడంలో చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట టిడిపి పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, కౌన్సిలర్లు సూరా భాస్కర్ రెడ్డి, గౌస్ బాషా, మాదాల శ్రీనివాసులునాయుడు, గంధళ్ల వేణు, టీడీపి నాయకులు గొట్టి గుండాల బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు, తోడేటి వెంకటయ్య, పొట్టిపోగు సాగర్ , 17వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఖాదర్ బాషా, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.


వాటర్‌ప్లాంట్‌ను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్, అధికారులు


దగ్ధమైన దుకాణం

దుకాణానికి నిప్పు

ప్రజాశక్తి-దగదర్తి

గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో దుకాణానికి పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన సంఘటన మండలంలోని ఉలవపాళ్ల హరిజనవాడలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. సుమారు ఒంటిగంట నుంచి రెండు గంటల మధ్యలో మంటలు రావడం గమనించి దుకాణం యజమానికి చెప్పడంతో వెంటనే దుకాణం వద్దకు చేరుకొని మంటలు ఎగిసిపడంతో, పక్కనే ఉన్న నీళ్లు పోసి మంటలను ఆర్పామని తెలిపారు. సుమారు రూ.50వేల ఆస్తి నష్టం జరిగిందని వారు తెలిపారు. దానిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టామని దుకాణం యాజమాన్యం తెలియజేశారు.

డెంగీ నివారణపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కావలి

జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉదయం బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (బిసిడిఇ) వారి ఆదేశాలు మేరకు డెంగీ నివారణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షత వహించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారాలను, వ్యర్థాలను రోడ్ల మీదకు విసిరి వేయకూడదని తెలియజేశారు. కళాశాల కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ వి.వసుంధర దేవి డెంగీ వ్యాధి ప్రాణాంతకమని, దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని తగు జాగ్రత్తలు పాటించి అప్రమత్తంగా ఉండాలని వివరించారు. సెల్ఫ్ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి ప్రసంగిస్తూ పరిసరాలలో దోమలను చేరకుండా నీరు నిల్వంచకుండా నిల్వ ఉంచకుండా బ్లీచింగ్ పౌడర్ వాడుతూ తగు జాగ్రత్తలతో ఉండాలని కోరారు. కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-దగదర్తి

ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దగదర్తి మండలం ఉలవపాళ్ళ ఐఒసి పెట్రోల్ బంకు వెనక ఉన్న పొదల్లో ఓ వ్యక్తి ఉరివేసుకొని మృతి చెంది ఉన్నాడన్న గ్రామస్తుల సమాచారంతో దగదర్తి పోలీసులు మంగళవారం సాయంత్రం సంఘటన స్థలానికి చేరుకున్నారు. సుమారు నాలుగు రోజుల క్రితం ఈ సంఘటన జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. బీహార్ రాష్ట్రం వైశాలి జిల్లాకు చెందిన ఇంద్రజిత్తు అదే ప్రాంతానికి చెందిన కొంతమందితో కలిసి 9న బీహార్ నుండి చెన్నైకు ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్‌లో బయల్దేరినట్లు తెలుస్తోంది. ట్రైన్ నెల్లూరు చేరుకునేసరికి తమ బృందంలోని ఇంద్రజిత్తు తప్పిపోయినట్లుగా గుర్తించి నెల్లూరు రైల్వే పోలీసులకు వారు సమాచారం అందించినట్లు తెలుస్తోంది. బృందంలో తప్పిపోయిన ఇంద్రజిత్తు ఉలవపాల సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద ఉరివేసుకొని చనిపోయి మృతదేహం గుర్తుపట్టని విధంగా తయారైంది. మృతుని వద్ద ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా వివరాలు లభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దగదర్తి ఎస్ఐ మరిడి నాయుడు తెలిపారు.

లైబ్రరీ సెస్సును చెల్లించాలి



ప్రజాశక్తి-ఉదయగిరి

జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నిర్దేశించిన లైబ్రరీ సెస్సును త్వరగా చెల్లించాలని ఇఒపిఆర్‌డి ఎన్.మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 17 పంచాయతీల్లో జిల్లా అధికారులు సూచించిన 40శాతం సెస్సును ఆయా కార్యదర్శులు జిల్లా ఖాతాకు జమ చేశారన్నారు. మండలంలో శకునాలపల్లి, తిరుమలాపురం పంచాయతీలు చెల్లించాల్సి ఉందన్నారు. వారు కూడా త్వరితగతిన చెల్లించాలని కోరారు.

సొంత నిధులతో తారురోడ్డు..

- ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డికి ప్రజల ప్రశంసలు

ప్రజాశక్తి-కావలి

గత ప్రభుత్వంలో రోడ్డు నిర్మాణంలో భాగంగా కల్వర్టు నిర్మించి రోడ్డు మరిచిపోవడంతో ప్రస్తుత ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి రోడ్డు నిర్మించి ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. రోడ్ల విస్తీర్ణంలో భాగంగా ఆటోనగర్ మెయిన్ రోడ్డులో కల్వర్టు నిర్మించారు కానీ రోడ్డు వేయకుండా పట్టించుకోలేదు. వర్షాకాలం వస్తే రోడ్డు గుంతలమయం జలమయం వర్షపు నీరు నిల్వ ఉండి వాహనదారులు అటుగా వెళ్లాలంటే భయపడేవారు. పక్కనుంచి వెళ్లాలన్నా వేరే దారి లేదు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా మట్టి తోలి, గుంతలు పుడ్చినా వర్షాలకు మళ్లీ కొట్టుకుపోయేవి. అందుకేనేమో ప్రజలు విసిగిపోయి తమ గోడు వినేవాడు కావాలి అని కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించు కున్నారు. ఆయన గెలిచిన తర్వాత ఆటోనగర్లో, ముసునూరు సెంటర్లో కంకర తోలించి చదును చేశారు. కానీ అది కూడా కొద్దివర్షానికి కొట్టుకొని పోతుందని అప్పటికప్పుడు వర్షానికి తట్టుకునే విధంగా నాణ్యత గల తారు రోడ్డువేయించారు. ఆ మేరకు ప్రజలు ఎంఎల్ఎపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.


ఎంఎల్ఎ సొంత నిధులతో వేసిన రోడ్డు

'ఒవెల్' స్కూల్లో ఎన్‌సిసి ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు అన్నమయ్య సర్కిల్ ప్రాంతంలో ఉన్న ఒవెల్ ఐసిఎ, వి-అడ్వాన్స్, 5 ఎఫ్ పాఠశాలలో నేషనల్ కేడెట్ కార్ప్స్‌ను మంగళవారం ప్రభుత్వ అనుమతులతో దిగ్విజయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ గణేష్ గొడంగవే, సూపరింటెండెంట్ జి.సాగర్‌ముకుంద, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ అరుణ్‌కుమార్‌శర్మ, పిఐ స్టాఫ్ వెంకటేష్‌లు విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఎన్‌సిసి ఆర్మీ, నేవీ, ఎయిర్ వింగ్‌లతో కూడిన ట్రై-సర్వీసెస్ ఆర్గనైజేషన్‌గా స్వచ్ఛందంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు శిక్షణను ఇస్తుందని తెలిపారు. ఈ శిక్షణలో విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి గల పౌరులుగా అభివృద్ధి చేయడం, విలువైన జీవన నైపుణ్యాలను అందించడంలో ప్రముఖ పాత్రను పోషిస్తుందని తెలిపారు. అదేవిధంగా ఒవెల్ పాఠశాల డైరెక్టర్ ఆర్.వేణు మాట్లాడుతూ విద్యార్థులలో నిస్వార్థ సేవ చేయాలనే ఆశయాలతో పాటు, వ్యక్తిత్వం, ధైర్యం, సహృదయ, క్రమశిక్షణ, నాయకత్వం, లౌకిక దృక్పథం, సాహసం, క్రీడా స్ఫూర్తి వంటి లక్షణాలు పెంపొందించుకుని ఉత్తమ దేశ పౌరులుగా ఉండేందుకు ఎన్‌సిసిలో చేరాలని ప్రోత్సహించారు. నేషనల్ కేడెట్ కార్ప్స్‌ను ప్రారంభించిన వెంటనే ప్రేరణ పొందిన 8వ, 9వ, 10వ తరగతి పిల్లలు 50మంది చేరడం చూసిన కమాండర్ ఆశ్చర్యపోయి పిల్లల్లో ఈ నైతిక విలువలను చూసి ప్రిన్సిపాల్ యు.రమణయ్య నాయుడు అభినందించారు. కార్యక్రమంలో సిఇఒ ఆర్ ప్రమీల, జిఎం మహదేవ్, ఇడి బాలు, డిజిఎం శ్రీనివాసులు, యు.రమణయ్య నాయుడు, ఎస్‌కె రఫీ, మీనాక్షి, ఎజిఎం. గంగాధర్, ఐసిఒ ఎజిఎం కిషోర్, స్కూల్ ఎజిఎం హర్షవర్ధన్, ఇన్‌ఛార్జ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కమాండర్



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి వెంకట కృష్ణయ్య

కౌలు కార్డులు తప్పనిసరి

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని వావిళ్ళ తదితర ప్రాంతాలలో మంగళవారం వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో కౌలురైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ కౌలు రైతులు ప్రతిఒక్కరూ కౌలు రైతు కార్డు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని రకాల సబ్సిడీ విత్తనాలు ఎరువులు యూరియా వీరికి అందుతాయఅన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, విఆర్ఒ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కదిరి
H.M.O.P.NO:9/2024

Between:
తలుపుల రూప ...పిటీషనరు
మరియు
చిట్టేపాలెం వేణుగోపాల్ S/o Late సి.నరసయ్య , వయస్సు 43 సం॥లు, ఫైబర్‌డిష్ మెకానిక్ వ్యాపారం, ఇంటి నెం:27-7-237 (27-3-1036) కోదండరామాపురం- వార్డు నెం:27, నవీనభారతీ స్కూల్ దగ్గర, నెల్లూరు టౌన్ మరియు సిటీ ...రెస్పాండెంటు

పై దావాలోని రెస్పాండెంట్‌కు పేపరు ద్వారా నోటీసు

పై దావాలో రెస్పాండెంటు అయిన మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా పై కేసులో మీ హాజరు నిమిత్తము పై కోర్టులో తేది:08/08/2024 న వాయిదా కలదు. కావున మీరు పై తేదిన ఉదయం 10:30 గం॥లకు పై కోర్టు ఎదుట స్వతహాగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ అక్షేపణలు ఏమైన ఉన్నచో తెలియపరచుకో వలసినదిగా తెలియజేయడమైనది. లేని యెడల మీ పరోక్షమున పై దావా తీర్మానించబడునని తెలియజే యడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:08/08/2024
స్థలం:కదిరి

దూదేకుల షాలిమియా
పిటీషనరు తరుపు వకీలు, కదిరి.